# సింగిల్ పేజీ కథలు

## గురివింద

విశాఖపట్నం స్టేషన్‌కి చాలా హడావుడిగా చేరుకున్నాను. టైమ్‌కోసం వాచ్ చూసుకునేసరికి గోదావరి ఎక్స్‌ప్రెస్ బయల్దేరడానికి ఇంకా అరగంటే టైముంది. ఇంకా ప్లాట్‌ఫారం మీదకి ట్రైన్ రాకపోయేసరికి 'ఈరోజు లేటుందేమోలే' అనుకున్నాను. ఇంతలో అనౌన్స్‌మెంట్ వినిపించింది, గోదా



వరి ఎక్స్‌ప్రెస్ ఒకటవ నంబరు ప్లాట్‌ఫారం మీదకి రాబోతోందని. జేబులోంచి టిక్కెట్ తీసి నంబరు చూసుకొన్నాను. ట్రైన్ ఆగాక నెమ్మదిగా నా బెర్తు ఎస్-4, 62లో కూర్చున్నాను.

ఇంతలో పక్కబెర్త్ నుండి కేకలు వినబడటంతో అటుచూశాను. ఒక నడివయసు అతను అరుస్తున్నాడు. నలభై పైన ఉంటుంది అతని వయసు. ''డబ్బు కావాలంటే అడుక్కోరా. అంతే కాని ఇలా అందరినీ మోసం చేయకు'' అని. 'ఫట్'మని శబ్దం వచ్చేలా కొట్టాడు కూడా. దెబ్బ తిన్న కుర్రాడు 'ఛాయ్' అమ్మేవాడు.

''ఇంతకీ వీడు చేసిన మోసం ఏంటండీ?'' అడిగాడు అతని పక్కనున్నతను. ''ఛాయ్‌కని పది రూపాయలిచ్చాను. చిల్లర లేదంటూ అర్ధరూపాయి తగ్గించి ఇచ్చాడు. ఈ పక్కనే ఉన్నతనికి కూడా అలాగే చేశాడు. తీరా చూస్తే వాడి జేబునిండా చాలా చిల్లరుంది. ఇలా మోసం చేసేవారంటే నాకు చాలా చిరాకు'' అన్నాడు.

ఓస్ ఇంతేనా? అన్నట్టుంది ఆ ప్రశ్నించినతని ముఖం. నాకూ అలానే అనిపించింది.

''అలాగే సార్. ఇంకెప్పుడూ ఇలా చేయను'' అంటూ చిల్లర ఇచ్చేసి వెళ్తున్న ఆ కుర్రాడి ముఖం చూస్తే నాకు జాలేసింది.

కొంతసేపటికి టి.టి.ఇ వచ్చాడు. అందరి టిక్కెట్లు చెక్ చేస్తున్నాడు.

ఇందాక ఛాయ్ కుర్రాడ్ని చెంప ఛెళ్ళుమనిపించినతని వంతు వచ్చింది. టి.టి.ఇ టిక్కెట్ అని అడగబోయేంతలో అతను లేచి బాత్రూమ్ వైపు వెళ్తున్నాడు.

నేనూ, ఇందాక ప్రశ్నించినతనూ అతనివైపే చూస్తున్నాం.

''ఏయ్ మిస్టర్? మీ టిక్కెట్ చూపించండి'' టి.టి.ఇ అడిగాడు.

''అదీ సార్! మీరు ఒక్కసారి ప్రక్కకి వస్తే మాట్లాడాలి'' గుసగుసలాడుతున్నట్టుగా చెప్పాడు టి.టి.ఇ చెవిలో.

మొదట ఇరవై రూపాయల నోటు అందించాడు టి.టి.ఇకి. అతను తల అడ్డంగా ఊపాడు. ''అదికాదండీ, ఇది కూడా ఉంచండి ప్లీజ్'' అంటూ మరోనోటు అందించాడు.

టి.టి.ఇ అతనిని వదలి తర్వాత వాళ్ళ దగ్గరకెళ్ళాడు. మేమిద్దరం ఒకరి ముఖాలు ఒకరు చూసుకొన్నాం.

**-పుట్రేవు శ్రీనివాసరావు** (హైదరాబాద్)

## మోసం

''సార్..'' అన్న పిలుపు విని వేగంగా నడుస్తున్న రంజిత్ కాస్త ఆగి వెనక్కి తిరిగి చూశాడు. కాలేజీలో క్లర్క్‌గా పనిచేస్తున్న గణేశ్‌ను చూసి ప్రతి నమస్కారం చేసి ఏమిటి అన్నట్లు అతని వైపు చూశాడు.

''మీ అమ్మాయి డిగ్రీ ఫైనలియర్ పరీక్ష రాసిందనుకుంటాను సార్'' ఎంక్వయిరీ చేస్తున్నట్లు, ఆత్మీయత ఉట్టిపడుతున్నట్టుగా అడిగాడు గణేశ్.

''అవును. ఓ పేపర్ రాసిందనుకుంటాను'' జ్ఞాపకం చేసుకుంటూ బదులిచ్చాడు రంజిత్.

''నిన్న యూనివర్సిటీకి వెళ్లాను సార్'' అని ఏదో విశేషం చెప్పబోతున్నట్టుగా మొదలుపెట్టాడు గణేశ్.

''ఏమిటి విశేషం?'' అని రంజిత్ కుతూహలంగా ప్రశ్నించాడు.

''మీ అమ్మాయికి వచ్చినమార్కులు చూశాను సార్. చాలా తక్కువ వచ్చాయండీ'' అంటూ గణేశ్ ముఖం అదోలాపెట్టాడు.

''అలాగా! ఎన్ని వచ్చాయి'' ఆత్రంగా ప్రశ్నించాడు రంజిత్.

''ఇరవై ఏడు సార్'' అన్నాడు గణేశ్.

కాస్సేపు విచారంతో మౌనం పాటించి రంజిత్ మరలా ఇలా అన్నాడు. ''మరి రీటోటలింగ్‌కు ప్రయత్నిస్తే ప్రయోజనం ఉంటుందంటారా?'' అని సలహా అడిగాడు.

''ఏమీ లాభం లేదుసార్. మరో పనిచేయడం మంచిది సార్'' ఏదో సలహా ఇస్తున్నట్లన్నాడు గణేశ్.

''ఏమిటో చెప్పు'' తొందరపెట్టసాగాడు రంజిత్.

''నాకు బాగా ఆత్మీయుడైన ఒకతను యూనివర్సిటీలో ఉన్నాడు. ఆయనకు ఫోన్ చేసి ఏం చేస్తే బాగుంటుందో కనుక్కొని మీకు ఫోన్ చేస్తానండీ'' అంటూ రంజిత్ ఫోను నెంబరు తీసుకొని వెళ్లిపోయాడు గణేశ్.

సరిగ్గా రాత్రి ఎనిమిది గంటలకు ఫోన్ రింగయింది రంజిత్ ఇంట్లో. అది తప్పకుండా గణేశ్ నుండే అయివుంటుందనుకొని రిసీవర్ ఎత్తాడు రంజిత్.

''నేను సార్ గణేశ్‌ని. యూనివర్సిటీకి ఫోన్ చేసి విచారించానండీ. నాకు తెలిసినాయన రీ టోటలింగ్‌కు ప్రయత్నించడంవల్ల ఏమీ లాభం ఉండదనీ,